ఆంధ్రభూమి వారపత్రిక

ఆదివారం, 13-9-1964

గడచినరోజులు

(గతవారం తరువాయి)

(21)

డాక్టర్ పి. తిరుమలరావు

ఇంతకీ మసానీ ఆ అఖిల భారత విద్యార్థి మహాసభలను రద్దు చేసినసంగతి సభ మొదటిరోజు ఉపన్యాసాలూ అవీ అయిపోయాయి. మర్నాడు తీర్మానాలురావాలి. ఆవేళరాత్రిదాకా పొద్దుపోయేవరకూ "ఐయామాన్ సన్సు"లో మంతనాలూ, "సబ్జక్ట్స్" కమిటీలో, తీర్మానాలు ఎంతకూ తేలవు. నిద్రలు పోయేవాళ్ళను మళ్ళమళ్ళీ లేపికూర్చో పెడుతున్నారు. చివరకు అన్నీ కమ్యూనిస్ట్ పార్టీవారు ప్రవేశపెట్టినవే నెగ్గినాయి.

ఈ గూర్పుల గొడవలు మాకు తెలియవు. అంతా ఒకటేఅనుకున్న అయోమయం మాది. కాని ఆ రాత్రికే కామ్రేడ్ మసానీకి తెలిసిపోయింది. ఈ సభలంతా కమ్యూనిస్టుల చేతుల్లోవున్నాయని. ఇంకేం, మర్నాడు సభ సమావేశం అయిన వెంటనే మసానీ లేచి, ఈ సభంతా కమ్యూనిస్టులమయంగా వున్నదన్నవిషయాన్ని బయట పెట్టి, ఈ సభ నింతటితో రద్దుచేస్తున్నానని చెప్పి బయటికొచ్చేశాడు. తరువాత వెంటనే పత్రికా ప్రకటనచేసి రైలెక్కాడు!

"అశాస్త్రీయం"

మా అవస్థ చూడండి. క్రిందటి రోజే కామ్రేడ్ మసానీకి జై అంటూ పొలికేకలేసి దండలతో పూరేగించి తీసుకొచ్చాము. మళ్ళీ మర్నాడే "మసానీ డౌన్ డౌన్" అంటున్నామే అని ఆశ్చర్యం వేసిందిరాజకీయనాయకులకర్థమే లేనట్లుతోచింది. మసానీతోపాటుబయటి వూళ్ళనుంచివచ్చిన ప్రతినిధులు కూడ వెళ్లిపోయారు. ఇక అచ్చమైన కమ్యూనిస్టులూ, మాలోటి జాతీయ వాదులూ మిగిలాము. కామ్రేడ్ మసానీ చేసినది అశాస్త్రీయమైన చర్యఅని తీర్మానం ప్యాసుచేసి అదేరాత్రిట్లో మిగతా కార్యక్రమం నడిపించాము.

అప్పటికోవింతజరిగింది. మసానీ వెళ్లిపోయిన కొంతసేపటికి వెనకనుంచి కామ్రేడ్ పి. రామమూర్తి వచ్చి అందరికీ చిన్నచిన్న కమ్యూనిస్ట్ "ఫ్లాగులు" పంచిపెట్టాడు అవి చొక్కాలమీదధరించటానికన్నమాట. ఈ కమ్యూనిస్ట్ జెండాల జెడదేమిటని వాకు చిరాకేసింది. ఈ సంగతి బాగాలేదు-అని డాక్టర్ రామ్‌తోచెప్పా అతను నా అవివేకానికి లోలోపల నవ్వుకునుంటాడని నా ఉద్దేశ్యం!

డాక్టర్ రామ్‌అంటేఅప్పుడు మా అందరికీ వాయకుడు. అయన ఓ పికక అంతులేదు. రోజుకు 80,40 మైళ్ళు ఆవలీలగా సైకిల్‌తొక్కేవాడు. మా అందరిచేతకూడ తొక్కించి హోస్టళ్ళన్నీ రాత్రికి రాత్రితిప్పేవాడు. అప్పుడతను కమ్యూనిస్ట్. ఏ "ఇస్టు" అయినా అందరికీ యిస్తుడు, ఇపుడు నెల్లూరులో ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ప్రాక్టీస్‌లో కూడవున్న ఆవులదగ్గర పిండడం, లేని దూళ్ళకు పంచటం ఈయన ఆశయం!

ఈసంఘటననుచేడుసింహావలోకనము చేసుకుంటే, ఆ రోజుల్లో వామపక్షం ఎంత నివురుకప్పిన నిప్పులా వుండేదో తెలుస్తుంది. తోడేలు చర్మంతో వున్న పులులు, పులిమచ్చలతోవున్న తోడేళ్ళు-అసేకరకాలైన ఈ మృగాలన్నీ మృగరాజెవరవేవిషయంతెల్పక, సిద్ధాంతవిభేదాలు పైకిపొక్కకుండా సమావేశాలు జరుపుతూండడము ఆనాటి తమాషా. కాని మాలోటి వాళ్ళకు ఆ తమాషా తెలుసుకోవటంలోనే ఓతరం గడిచిపోయింది.

తిరువాన్కూరు-సర్ "సి పి."

1938-39 నాటికి బ్రిటిష్ పాలన క్రిందవున్న రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలురాగానే, బ్రిటిష్ వారి సామంతులైన దేశీయ ప్రభువులు పాలిస్తున్న ప్రాంతాలలో స్వతంత్ర పోరాటాలు ప్రజ్వరింపకుండా ఉండ సామంతులకు వ్యతిరేకంగాజరిగే ప్రజా పోరాటాలను, వాటి సమస్యలకు పరిశీలించటానికి, సలహాదారుగావుండి సలహాలు ఇవ్వటానికి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారినిచాలాకాలం వుంచారు. అప్పుడు చిల్లరమల్లరవి ఏవైనా నాకానీండి 650కి మించి సామంతరాజ్యాలుండేవి.

"ఉక్కు మనిషి" పటేల్‌కు కూడ ఎదురుతిరిగి. స్వాతంత్ర్యం వచ్చాక మొరాయించినవాటిలో మొదటిది తిరువాన్కూరు, రెండోది హైదరాబాదు. తిరువాన్కూరుకు సర్. సి. పి. రామస్వామిఅయ్యర్. దివాన్‌గావుండేవారు. అరోజుల్లో కాశ్మీర్, తిరువాన్కూర్ సంస్థానాల్లో నడుస్తున్న ప్రజా ఉద్యమాలకు వ్యతిరేకంగా ఒక కిటెల ప్రచారం, కొంతజరుగుతూండేది. కాశ్మీర్‌లో హిందూ మహారాజుండేవారు. ప్రజలలో ఎక్కువ జనాభా ముస్లిమ్‌లు కి షేఖ్ అబ్దుల్లా నాయకత్వం కింద అన్ని మతాలవాళ్ళు స్వాతంత్ర్యంకోసం పోరాటం నడుపుతూంటే, దానిని హిందూ మహారాజును పదదొయ్యటానికి ముస్లిములు పన్నినకుట్రగా ప్రచారం జరుగుతూండేది.

అట్లాగే హైదరాబాద్‌లో ముస్లిమ్ నవాబుకు వ్యతిరేకంగా హిందువులు అలజడిచేస్తున్నట్టు ఈ వర్గంవారు చిత్రించేవారు. ఇక తిరువాన్కూర్‌లో ధనికులు. విద్యావికులు ఎక్కువభాగం నాయర్ క్రైస్తవులు కావటంచేత, అక్కడి ఉద్యమాన్ని హిందూ మహారాజుకు వ్యతిరేకంగాచేసిన మతోన్మాదంఅని కొందరు వాదిస్తూండేవారు. ఈ మాదిరిగా ఆ రాష్ట్రాలలో పాలకులు, ప్రజలు వేర్వేరు మతస్థులు కావడంచేత మతదృష్ట్యా ప్రజలను మళ్ళాపెట్టటానికి పాలకులు ప్రయత్నించేవారు. పండిట్ నెహ్రూ మొదటినుంచే ఈ విష ప్రచారాన్ని ఖండిస్తూ, ఇవి ప్రజా ఉద్యమాలు కాని మతోద్రేకాలుకావని ప్రచారం చేస్తుండేవారు. చివరికి ఓమారు కాశ్మీర్‌లో అరెస్టుకూడ అయ్యారు.

తిరువాన్కూరులో సర్. సి. పి దివాను అయితే, ఇప్పటి మన ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంథాను పిళ్లే గారు కాంగ్రెసు అధ్యక్షులుగా వుండి ఉద్యమాన్ని నడుపుతూండేవారు! అప్పటియువకులూ, ఇప్పటి సర్వోదయనాయకులూ అయిన శ్రీ ఎ. రామచంద్రన్‌కూడ నాయకత్వంవహిస్తూండేవారు. సర్. సి. పి. ఈ ఉద్యమాన్ని అణచటానికి తివ్రంగా ప్రయత్నించినా ఆయన కొంతవరకే కృతకృత్యులు కాగలిగారు. విద్యార్థులు సమ్మెలు చేశారు. ఎక్కడచూసినా తుపాకిగుళ్ళులు, లాఠీచార్జీలు. పోలీసు "జులుము" పెరుగుతూ వచ్చింది అప్పుడు ఈ తిరువాన్కూరు ఉద్యమంలోపాల్గొని కష్టాలకు గురయిన విద్యార్థుల సహాయార్థం మద్రాసు విద్యార్థులమంతా "తిరువాన్కూరు విద్యార్థుల సహాయవారం" జరిపాము!

ఆరోజులలోనే మైసూరులో కూడ ప్రజోద్యమాలు సాగుతుండేవి. అప్పుడు బెంగుళూరులో కూడ విద్యార్థుల మీద లాఠీచార్జి జరిగింది. వారికి సానుభూతి తెలుపుతూ అప్పటికి కొంతకాలం క్రిందట "బెంగుళూరు విద్యార్థి దినం" జరిపాము. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే, ఆవిప్లవ దినాల్లో ఎప్పుడూ విద్యార్థులు ముందుకు రావటం, వారి తరుచు లాఠీలకు, తుపాకీలకు గురవుతూ వుండటం జరుగుతూవుండేది

తిరువాన్కూరు విద్యార్థి సహాయ నిధికోసం ఒకవారము విద్యార్థులమంతా డబ్బాలు పుచ్చుకుని ఎవరు ఎంతయిస్తే అంతపుచ్చుకని 5,6వందలరూపాయలు వసూలుచేశాము. ఈ వసూళ్ళ డబ్బుకాదు ముఖ్యం. ఇతర రాష్ట్ర ప్రజల, విద్యార్థుల సహకార సానుభూతులకు ఆ చందాలు నిదర్శనము. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు కావడంతో, సంస్థానాలలోని ఉద్యమాలకు ఈ రకమైన ప్రోత్సాహం అమితంగా లభించటంలో ఆశ్చర్యం లేదు.

శ్రీ రాజాజీ వాదన

అయినా ఒక ఆశ్చర్యకరమైన ఘటన జరగనే జరిగింది. చంచాలకు మంత్రుల వద్దకు వెళ్ళాలనే సదుద్దేశం మాకు కలిగింది. ముందుగా ముఖ్యమంత్రి అయిన శ్రీ రాజగోపాలాచారిగారివద్దకునలుగురయిదుగురము వెళ్ళాము. వారుఇంట్లో హాలులో ఉయ్యాల బల్లమీద కూర్చున్నారు. మాకు కుర్చీలు. ఆనాటి సంభాషణ నేనుమర్చిపోలేదు. అదిరాజ్యతంత్ర నీతిసారాన్ని తెలుపుతుందో లేక ఆనీతి సారంలోవున్న నీరసాన్ని తెలుపుతుందో పాఠకులకు వదిలేస్తాను. మాబృందంలో మాట్లాడటం నేనే మొదలెట్టాను. ఆయనంతా సావధానంగా విని, తన మాత్రం చందా యివ్వకూడదన్నారు. ఆయన ఉద్దేశం మాకు తెలియలేదు, "మీరివ్వకపోతే మిగతా మంత్రులూ వాళ్ళుకూడ ఇవ్వరు. అందుచేత మీరు తప్పకుండా లోటీచెయాలి"అన్నాము ఇది లోటీ వ్యవహారంకాదు. ఇందులో రాజకీయంగా కొన్ని చిక్కులున్నాయి అన్నారు. అయితే, మీరు చేశంలో విప్లవాన్నికోరే కాంగ్రెసు సంస్థ తరపున ముఖ్యమంత్రి అయివుండికూడా ఇలాగు సంస్థానంలో జరుగుతున్నప్రజా ఉద్యమానికి తోడ్పడకపోతే ఎలాగు" అని అన్నాను.

"అదేచిక్కు, నేను ఒక రాష్ట్రానికి అధిపతిగావుండి మరొక రాష్ట్రపు అధిపతికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి తోడ్పడకూడదు" అన్నాడు రాజాజీ.

"అయితే ఆ నిరంకుశ ప్రభుత్వాన్ని మార్చవద్దా?"

"అక్కడిఉద్యమం మీరనుకునే మాదిరిది కాదు. అక్కడ నిరియన్ క్రిస్టియన్లు తిరగబడుతున్నారు. అందుచేత కూడ నేనేమీ కలుగచేసుకునే పరిస్థితిలో లేను"

"అయితే మీరు చెప్పే వ్యాఖ్యానం పండిట్ నెహ్రూ చెప్పే వ్యాఖ్యానానికి వ్యతిరేకంగా వున్నది. ఆయన కాశ్మీరు, హైదరాబాదు, తిరువాన్కూరు విప్లవాలనుగూర్చి, అవి ప్రజా ఉద్యమాలుగానూ, మతప్రసక్తి లేనివిగానూ వర్ణిస్తున్నారే-మరి మీరిట్లా అంటున్నారు. ఎలా?" అని అడిగాను.

నేను అంతటితోనూ వదిలిపెట్టలేదు. మన దేశపు సంఘస్థితినే తీసుకుంటే ఎక్కువమంది విద్యాధికులు అగ్రజాతి వారైన బ్రాహ్మణుల్లో వున్నారు. అందుచేత దేశంలో తలెత్తే ప్రతినూతన ఉద్యమంలోనూ వారే ముందు ఉంటూ వచ్చారు. ముందర ఇంగ్లీషు భాష నేర్చుకున్నది వాళ్ళు బ్రిటిషువారి వద్ద ముందర పెద్ద ఉద్యోగాలు సంపాదించింది వాళ్ళు అట్లాగే బ్రిటిషువారి అట్లాగే బ్రిటిషువారిమీద తిరగబడ్డ కాంగ్రెసు ప్రభుత్వంవస్తే, అందులోని 11మంది మంత్రులలోనూ 7గురు మంత్రులు బ్రాహ్మణులే అందుచేత ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా, లేక బ్రాహ్మణ ప్రభుత్వమా?

దీనికి సమాధానంగా ఆయన-తిరువాన్కూరు సమస్య మన జిల్లాలలో వున్న కమ్మ మొదలైనవారి సమస్యలాగ ఉందన్నారు. మంత్రివర్గం ఏర్పాటు చేయటంలోనూ, ఉద్యోగాలు పంచటంలోనూ కులమత ప్రాతిపదిక మీగ ఆయనకు ఎన్నో అభ్యర్థనలు వచ్చి ఉండవచ్చు అందుచేత ఆయన ఆ ప్రస్తావనచేశారు. అందులో నాకేమీ తప్పు కనిపించలేదని చెప్పాను. గాంధీకి 90 మందో, ఇంకా ఎక్కువో ఇతర కులాలవారు ఈ దేశపు పాడిపంటలను, సంపదకు కృషిచేస్తూ ఇప్పుడిప్పుడు విద్యాధికులవుతూ, ఉద్యమాల్లో పాల్గొనీ, త్యాగాలుచేసి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నప్పుడు-అధికారంలో కొంత భాగం ఇమ్మనటంలోనూ, గౌరవస్థానాలను అందుకోవాలని చూడటంలోనూ అసహజమేమీ లేదని నా అభిప్రాయంగా చెప్పాను. ప్రతిదానికీ సమాధానం చెప్తూంటే-

"మీది కృష్ణాజిల్లావా? మీరు బ్రాహ్మణులా?" అని అడిగారు.

"అవునండి"

"కనిపిస్తోనే ఉంది."

వాదనైతే చేశాముగాని, ఆయనతో చందా వేయించలేకపోయాము.ఆయన చెప్పిన మొదటి అభ్యంతరానికి ఆయన అంటిపెట్టుకునే వున్నాడు. తను ఒక రాష్ట్రానికి అధిపతి. అందుచేత మరొక అధిపతికి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని సమర్థించరాదు. మా యువకుల వుద్యోగం మాది. అందుచేత - అట్లా అయితే మీవంటి కాంగ్రెసువాయకులు ఈ పదవుల్లో వుండడం నడుస్తున్న విప్లవానికే దెబ్బ అని ఆయనతో అనే నే

(మిగతా రేవ పేజీలో)

జీవిత వలయాలు

త్రిపురా చండూర్

"సుజా!"

'ఊ'

"ఇటుచూడు సుజా" అని అంటూ గడ్డం పుచ్చుకొని తనవైపు తిప్పుకొన్నాడు వాసుదేవరావు.

వీధిలో జనసమర్థానికి దూరంగా కూర్చున్న జంటను చూస్తున్న సుజాత బలవంతాన వాసు వైపు చూపులను తిప్పింది.

కుర్చెళ్ళను కెరటాలు ముద్దుపెట్టుకొంటున్నాయి. పైట గాలిలో తెరచాపలా ఎగురుతోంది. ముంగురులునుదుటి మీద నాట్యం చేస్తున్నాయి. వాసును. కనుగొనలనుంచిచూస్తూ అతని వైపు తిరిగింది.

"సుజా! నన్ను నీనుంచి దూరం చేసుకోవుగదూ?"

'ఊ'

"నీవు నా ప్రాణానివి"

"పరధ్యానంగా వున్నావేమిటి?"

"ఏమీ లేదు," అని అంటూ అతని ఒడిలోతలపెట్టుకొని పడుకొంది సుజాత అతని కనులోకి చూస్తూ. ఐదు నా ప్రేమికులకు అలాంటి దశ వుంటుందేమో ఆతన్మయతను వ్యక్తం చేయటానికి మాటలు దొర్కలేదేమో.

కెరటాలు మరీ దగ్గరకు రావటం వలన బట్టలు తడిసిపోతాయేమో అని లేవబోయిన సుజాతను వాసు రెండు చేతులతో ఆమెను బంధించి దగ్గరకు తీసుకొన్నాడు.

"సుజా! నీ పెదవులు ఎంత తీయగా వున్నాయి "

"వాసు! నీ చేతులలో ఎంత బలం వున్నదో."

* * *

ఏరా! ఇంటి దగ్గరనుంచి వుత్తరాలు వస్తున్నాయా, అని ప్రశ్నించాడు ఆ పత్ర మిత్రుడు మోహన్ వాసుని,

"ఆ"

"మాచెల్లెలుదగ్గర నుంచి గూడానా?

"ఇద్దరి దగ్గర నుంచీను"

సమాధానాలు ప్రాస్తున్నావా!"

"నాన్నకే వ్రాస్తున్నాను."

అని తప్పుచేసినరీతిగా తలవంచుకొన్నాడు. వాసు.

"సుగుణ ఏం చేసిందిరా! ఆమె బాధించడం అన్యాయం కదూ!" అని అడిగాడు మోహన్ ."ఆమెఅంటే ఇష్టం లేదు."

'ఆమె యేమిచేసింది! చేసింది నీవే. అంత ఇష్టంలేకవాడవు పెళ్ళి ఎందుకు చేసుకున్నావు?""తెలియనట్లుఅడిగిబాధించకు నన్ను. నన్ను నేను మోసగించుకోలేను.

"మరి అయిదే కట్నంకోసం, తండ్రి మాటను కాదనలేకఈ పనిచేసివుంటావు. మీ ఇద్దరి మధ్యా ఆ అమాయక జీవి ఎంత కృశించిపోతుందో అర్థం చేసుకోలేక పోతున్నావు" అనిబాధగాఅన్నాడు మోహన్."

"మనస్సు లేనిచోట మనవు ఉరికిలే నేను బాధ్యుడనా? నేను ఆత్మ వంచన చేసుకోలేను" అని గట్టిగా జవాబు చెప్పాడు వాసు

"పెళ్ళి చేసుకొన్నప్పుడు నిన్ను నీవు ఆత్మవంచన చేసుకోలేదేమో. కాని నీవు ఇప్పుడు ఎవరినైతే ప్రేమిస్తున్నావో వారేని జీవితాంతంవుండరు. అందరూ నీలాంటివారే వుంటారనుకోవటం భ్రమ. చేతులు కాలాక ఆకులు పట్టుకొనటంకంటే ముందే చిక్కునుంచి బయటపడితే కష్టాలను ఎదుర్కొనవలసిన అవసరం వుండదు" అని ఆ పమితుడికి హితబోధ చేయబోయాడు మోహన్.

" సుజాతను నానుంచి వేరు చేసుకోలేను, మా ఇద్దరిని ఎవ్వరికీ మీరు విడదీయలేరు" అని ఆవేశంగా జవాబు చెప్పాడు వాసు.

"నీవు ఎవరినైతే ప్రాణంకన్నమిన్న అని అపోహపడుతున్నావో వారే నిన్ను మోసగించగలరు. జాగ్రత్తగావుండటం మంచిది" అని చెప్పవలసిన విషయం మరచిపోయి, వాసు దగ్గరినుంచి విడిపోయాడు మోహన్.

ఒంటరితనం భరించలేక సినిమాకి వెళ్ళాడు వాసు కాని. నచ్చక మధ్యలోనే తిరిగివచ్చాడు గదికి. గదికివెడితే అశాంతి ఇంకా ఎక్కువ అయింది. బలవంతాన కళ్ళు మూసుకున్నాడు. తలనిండా అనేకచనలు. బయట ఆవరించిన చీకటి మనస్సులో భయాన్ని రేకెత్తించాయి. అశాంతితో నిండిన మనస్సు ఎందుకో కీడుని శంకిస్తోంది ఆలోచనలను ప్రక్కకు నెట్టి నిద్రకు వుపక్రమించాడు. పాత స్మృతులు కళ్ళముందు కారాడాయి.

* * *

ఎమ్. ఎస్. సి.రెండవ సంవత్సరంలో మొదట రోజులవి. మూడు నెలల వరకు అయిన తరువాత ఇంటికివెళ్ళాడు వాసు.వారి దిదొక పల్లెటూరు.అయినా అది మద్రాసుకు చాల దగ్గర అయినా పట్టుబట్టి జేరాడు. తల్లి లేదు. కన్న తండ్రి తల్లి కన్న ఎక్కువ గారంగా పెంచాడు. కాని అవసర సమయాలలో కొడుకుల పట్ల కాఠిన్యం వహించేవాడు. ఆయనలో వృత్తిధర్మం బాగా జీర్ణించుకొని పోయింది. కొడుకులను అదలించకపోతేఎందుకూ పనికిరానివాళ్ళుగా తయారవుతారని ఆయన భావన. వాసు పై చదువుల నిమిత్తం మద్రాసులో వుంటున్నాడు తండ్రి ధనవంతుడు. ధనవంతులు తలచుకొంటే కొండమీద కోతి నయినా తేగలరన్న సత్యాన్ని ఆయన రుజువు చేశారు వాసు తండ్రి సుబ్బారావుగారు.

ఒక రోజు మధ్యాహ్నం తీరుబడిగా అంటే ఆదివారం కావటం వలన. వాసు తండ్రి తీరికగా కూర్చొని దీర్ఘాలోచనలోమునిగియున్నారు, వాసు తండ్రితో మాటాడుచూనిఆయనగదిగుమ్మందగ్గరికి వచ్చి లోనికి చూశాడు. ఆయన్ను కదలించటం బాగుండదని లోనికి పోయాడు. అంటే తన గదిలోకి వాసు. మనసంతా అల్లకల్లోలంగావుంది సుజాతలో తిరిగిన మధుర స్మృతులు అతన్ని వెంటాడుతున్నాయి. అతియ్యటి బాధను భరించలకపోతున్నాడు

తండ్రితో ఆరోజు తెగించి చెపుదామను కొన్నాడు. కాని సిగ్గు. అదే మగవారు కాబట్టి అభిమానం అని అనవచ్చు నేమో అది అడ్డువచ్చింది. కాని వాసు విషయంలో దానిని సిగ్గుగానే భావించవచ్చు. అసలే అతనికి విడియం జాస్తి దానికి తోడు తండ్రి అంటే భయం గూడ వుంది. "వాసూ," అన్న గంభీరమైన పిలుపుకు వాసు ఆలోచనల పరిధుల నతిక్రమించి మన లోకంలోకి వచ్చాడు.

"వస్తున్నాను", అని అంటూ తండ్రి గదిలోకి వెళ్ళాడు వాసు

ఆయన తన చూపులు కొడుకునుంచి తప్పించి కుర్చీ మీదకు మళ్ళాయి. అర్థం చేసుకొన్నాడు. వాసు ఆ చూపులను "అంత తీరుబడిగా మాట్లాడవలసిన విషయం ఏమిటా?" అని తనలో తను అనుకొంటూ కుర్చీలో కూర్చున్నాడు వాసు. కొన్ని నిముషాలు కళ్ళద్దం అవరించింది ఇద్దరి మధ్య మౌనాత్మగా వాళ్ళ దగ్గర నుంచి వుత్తరం వచ్చింది అనిఅన్నాడు సుబ్బారావుగారు.

"ఏవరి దగ్గరి నుండి?" అని యథాలాపాన్ని వ్యక్తం చేశాయి.

"ఆ" అనే ఒక్క అక్షరం పలికి వాసు వైపు చూపించాడు. ఆ లేఖ అందుకొని చదివి తండ్రి ఆలోచనలో పడిపోయాడు. ఆ లేఖ వాసు చేతిలోకి వచ్చింది. ఆ లేఖ చదివి వాసు ఆలోచనలో పడిపోయాడు. ఆ లేఖ తండ్రి చేతిలోకి వచ్చింది. ఆ లేఖ

ఆదివారం గ్రహబలం

13-9-1964 మొదలు 19-9-1964 వరకు

(రచన:-దిఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి, మెయిన్ రోడ్ - హైదరాబాద్ - 20)

మేషం

(అశ్వని. భరణి కృత్తిక 1)

మీ కుటుంబ పరిస్థితులూ, ఆరోగ్యమూ, సర్వ విధాలా చక్కబడటంతో ఈ వారంలో మీ మనస్సంతృప్తి కేమీ లోటుండదు. ఆర్థికంగా మీరు బాధ పడాల్సిన అవసరం ఏమీలేదు. నిజానికి ఈ వారంలో అదృష్టం మిమ్మల్ని ఏదో విధంగా పరిస్తుందనే చెప్పవచ్చు. మొదటి నాలుగు రోజులూ సామాన్య ఫలితాలనే ఇచ్చినా, మిగిలిన మూడు రోజులలో మీరు తలపెట్టిన అన్ని కార్యాలూ పరిపూర్ణ విజయాన్ని సాధించగలుగుతాయి. కవులూ, చిత్రకారులూ, సంగీత విద్యానిపుణులూ ఉన్నతాదర్శాలతో తమతమ రచనలను సాగించాము ఊహించనంతగా ప్రజాభిమానాన్ని చూరగొనగలుగుతారు. మీవృత్తి వ్యాపార, ఉద్యోగాలలో చెప్పుకోదగినంత అభివృద్ధి తప్పక కనబడుతుంది. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ కూడా మీదే పైచేయి అని చెప్పవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3 4, రోహిణి, మృగశిర 1, 2)

ప్రభుత్వాధికారులతోనూ, సమాజంలోని యితర పెద్దలతోనూ మీరు చేసే సంప్రతింపులవల్ల వెంటనే అనుకూల ఫలితాలు లభించకపోవచ్చు. కొలది ముందు చెనుకలుగా మీ ఆశయాలు మాత్రం నెరవేరగలవు. 14వ తేదీ తర్వాతి మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ ఏదో కొంత జాప్యం కనబడుతూనే ఉంటుంది. కాని మీరు నిరాశ చెందవలసిన అవసరంలేదు. వారాంతములో మీకు అన్ని విధాలా సంతోషాన్ని కలిగించే పరిస్థితులు ఏర్పడగలవు. ఈ విషయంలో మీ మిత్రులూ, బంధువులూ మీకు అనేక రీతులుగా తోడ్పడగలుగుతారు. మీ ఆర్థికపరిస్థితిని గురించి ప్రత్యేకించిచెప్పుకోవాల్సినదేమీఉండదు నిత్యమూ మీరు పాల్గొంటూ ఉండే కార్యకలాపాలు యథాతథంగానే సాగిపోతుంటాయి. అధికంగా శ్రమించి పని చేయటం, తద్వారా ఆరోగ్యం కొంత యినా దెబ్బతినటం తప్పకపోవచ్చు. వారం చివరి రెండు రోజులలో మీ మనస్సు ఏవో అనవసరమైన చికాకులకు కారణమైన పాపభావం మాత్రం కనబడుతుంది.

మిథునం

(మృగశిర 3,4. ఆర్ద్ర పునర్వసు 1,2,3)

విద్యా, సాంస్కృతిక, కళారంగాలలో మీరు చేసేకృషికి తగినంత ప్రోత్సాహం తప్పక యీ వారంలో లభిస్తుంది. కుటుంబ విషయాలు సామాన్యంగా ఆనందదాయకంగానే ఉండగలుగుతాయి. వృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ ఏవో ఇబ్బందులు యింకాతలెత్తుతూనే ఉండవచ్చు. మీ వ్యాపారం అభివృద్ధిచెందుతూ యింకా ఎక్కువ పెట్టుబడులను కోరుతుంది. ఈ వారంలోని మొదటి సగభాగంలో ఉత్సాహమూ, ఆవేశమూ మీ మనస్సును రెచ్చగొట్టటం జరుగుతుంది. దానివల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ ఏ కొంతయినా ముందుకుపోగలుగుతారు. మాటలలో అమృతం చిందిస్తూ మనస్సులో విషం దాచుకొనే వారికి జాగరూకులై ఉండండి కోర్టు వ్యవహారాలూ, స్పెక్యులేషన్ మీకు శుభఫలితాలను అందజేయలేకపోవచ్చు. ఎక్కువ మొత్తాలలో డబ్బు మీ చేతిలోనికి రావటం, అలాగే తిరిగి ఖర్చయిపోవటం, జరిగే సూచనలు కనబడుతున్నాయి.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్య మి, ఆశ్లేష)

మీ ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగానే ఉంటుందని చెప్పవచ్చు. మీరే ప్రయత్నాలు చేసినా వాటన్నింటికీ మీ మిత్రులూ, ఉన్నతాధికారులూ, బంధువులూ తప్పక తమ ఆమోదాన్ని తెలుపుతూ చేతనయినంత సహకారం చేస్తూనే ఉంటారు. ఈ వారంలో డబ్బు కొంతయినా దుబారా అయి మీ చేత కూడబెట్టబడుతుంది. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలు మీకు తగినంత మనస్సంతృప్తిని ప్రసాదించగలుగుతాయి. రాజకీయ వాయకులూ, పత్రికా ప్రచురణకర్తలూ, వారాంతంలో తాము ఊహించి ఉండనంత ఘనవిజయాన్ని సాధించే అవకాశం ఉంది. కోర్టు విషయాలూ, స్పెక్యులేషన్ తప్పక శుభఫలితాలను ఇవ్వగలుగుతాయి, వివాహ విషయ ప్రవృత్తికీ, కళా సంగీత నృత్య ప్రదర్శనలకూ ఈ వారం చాలా అనుకూలమైనది.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1)

మీ మాటల చమత్కారంచేత మీ చుట్టూ చేరిన స్త్రీలూ, పురుషులూ ఉల్లాసభరితులై మిమ్మల్ని మరింతగా ప్రోత్సహించటం, అది మీ మనస్సును మత్తెక్కించి మీ చేత మీ అవధులనే దాటించటం ఈ వారంలో జరగవచ్చు. అలంకరణకుసంబంధించిన సాధనసామగ్రి మీ మనస్సును తప్పక ఆకర్షిస్తుంది. శృంగార కావ్యపఠన మూలకంగానూ, మీ కుటుంబంలోని వ్యక్తుల అభినందన మూలకంగానూ, మీ మనస్సుకు ఎంతో ఆనందం లభిస్తుంది. ఆర్థికంగా ప్రత్యేకమైన అభివృద్ధి ఏమీ లేకపోతుంటాయి. ఉద్యోగస్థులు బదిలీకావటంగాని, వారుపనిచేస్తున్న శాఖలోమార్పు రావటంగాని జరగవచ్చు. వ్యాపారస్థులు కొత్త వ్యాపారాలనుచేపట్టే అవకాశం ఉంది. ఏ విషయంలోనూ త్వరితగతిని అభివృద్ధి సాధింపబడకపోవచ్చు. 17వ తేదీ ఏదో కొన్ని ముఖ్యమైన మార్పులను మాత్రం సూచిస్తోంది.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

వృత్తులు, వ్యాపారము, ఉద్యోగాలు సక్రమమైన రీతిలో సాగిపోతుంటాయి. వారాంతం అన్ని విధాలా సంతోషదాయకంగానే ఉంటుంది. తర్వాత తర్వాత ఇంటా బయటా బాధ్యతలు హెచ్చుకావటమూ, మీ మనస్సునకు ఏ కొంతయినా చికాకును కలిగించటమూ జరుగుతుంది. ఆరోగ్య పరిస్థితి ఆశించినంత సంతృప్తినియలేకపోవచ్చు. అనేక మార్గాల ధనాదాయం కనబడవచ్చు. కాని మీ చేతిలో మిగిలేది మాత్రం తక్కువ. స్పెక్యులేషన్ లాభం రాకపోయినా, నష్టపడే సూచనలు మాత్రంలేవు. కోర్టు వ్యవహారాలలోనూ కాకీయాలలోనూ సామాన్యమైన విజయమే లభిస్తుంది. అవివాహితులు గృహస్థులు కాబోయే పరిస్థితులు ఈ వారంలో కొన్ని ఏర్పడగలవు. సంగీత, నృత్య, నాటకరంగాలలోని వారికి గొప్ప ప్రజాదరణ లభించే అవకాశం ఉంది.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీరు చేసే ఏ పనిలోనైనా మీకు పరిపూర్ణ విజయం కలుగుతుందని చెప్పే అవకాశం ఈ వారంలోలేదు. ప్రభుత్వాధికారుల నుండిగాని, సమాజంలోని ఇతర పెద్దలనుండిగాని మీ రేదైనా సహాయం పొందగోరితే అది ఈ వారం మొదటి నాలుగు రోజులలోనే పూర్తి చేసుకొనటంమంచిది వృత్తులను గురించి ఉద్యోగాలనుగురించిప్రత్యేకించిచెప్పేదేమీ ఉండదు, ఆర్థికమైన ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ వ్యాపారం అభివృద్ధి పథాన్నే అనుసరిస్తుంది. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకే విధమైన అనుకూలతా కనిపించకపోవచ్చు. అవసర పరిస్థితులలో బంధుమిత్రుల సహాయసహకారాలు లభిస్తూనే ఉంటాయి. ఆర్థికంగా అభివృద్ధి కనుపించకపోయినా, ఇబ్బందులు పడవలసిన అవసరం మాత్రంఉండదు. వారాంతంలో కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం పన్నగిల్లటమూ, దానివల్ల మీ మనశ్శాంతి కొంత కరువు కావటమూ జరగవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారమంతా ఆనందోత్సాహాలతో గడచిపోతుందని నిస్సంశయంగా చెప్పవచ్చు. వారమధ్యంలో ఆరోగ్యంకొంత లోపించే అవకాశం ఉన్నా, సఫలతలోనూ, సమావేశాలలోనూ పాల్గొనే కాలం హాయిగా గడిపే అవకాశమే ఉంది. స్పెక్యులేషన్, లాటరీ వగైరాల ద్వారా ఎక్కువ మొత్తాలలో ధనలాభం కలగటంగాని, భూసంపాదనగాని, విలువైన వస్తువుల కొనుగోలుగాని ఈ వారంలో తప్పదనే చెప్పవచ్చు. వ్యాపారాభివృద్ధికి బంధుమిత్రుల సహకారం తప్పక ఉంటుంది. ఉద్యోగులకు ఉన్నతాధికారాలు లభించే పరిస్థితులు ఏర్పడగలవు. విద్యా, సాంస్కృతిక, కళారంగాలలోని వారు ప్రజాభిమానాన్ని చూరగొంటారు. వృత్తులు మంచి ధనలాభాన్ని సంపాదించి పెట్టగలవు. ప్రతి పనిలోనూ మొదట చిన్న చిన్న ఆటంకాలు కలిగినా మనస్సు చిన్నబుచ్చుకొనవలసిన అవసరంలేదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

గతంలో మీకు కలుగుతూ వచ్చిన కష్టనష్టాలను పునశ్చరణ చేసుకొని దిగులుపడుతూ ఉండటం భావ్యంకాదు. ఈ వారాంతంలోగా మీకుసంబంధించిన అన్ని రంగాలలోనూ మీరు ఏ కొంతయినా ప్రగతిని సాధించగలుగుతారు. ఇంతవరకూ మీ విషయంలో నిరాదరణ చూపుతూవచ్చిన పెద్దలు తమంతట తామే ఏదో విధంగా మీకు తోడ్పడే అవకాశాలు కనబడుతున్నాయి. బంధుమిత్రులు మీ అవసరాల్లో తప్పక ఆదుకుంటారు. వృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ ఇంతకాలంగా ఎదురౌతున్న ఇబ్బందులు కొలదిగానైనా ప్రక్కకు తొలగిపోగలవు, ఆశించిన డబ్బు చేతికి అందటమూ, అది మీరు ఇదివరలో చేసిన బాకీలు తీర్చటానికినరిపోవటమూ జరుగుతుంది. కోర్టువిషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ జాగ్రత్తగా వుండటం మంచిదికాదు, ఆశించినా డబ్బు చేతికి అందుతూనే ఉంటుంది. అంతకంటె ఎక్కువలాభం ఆశించినా ప్రయోజనం ఉండదు. ప్రతిస్పర్ధులనుండి హాని కలగకుండా రాజకీయనాయకులు జాగ్రత్త పడాల్సి ఉంటుంది.

మీనం

పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి

సాధారణంగా ఈ వారమంతటా ఉత్సాహపూరితమైన వాతావరణమే మీకు కనిపిస్తుంది. మొదటి సగభాగంలో ఆర్థిక పరిస్థితిలోనూ, ప్రభుత్వాధికారులతో జరిపే సంప్రదింపులలోనూ మీకు తగినంత అనుకూలతయే కనిపిస్తుంది వారమధ్యంలో మీరు కొన్ని ఘనకార్యాలను సాధించి గర్వితులు కాగలుగుతారు. కాని అది హద్దులలో ఉండకపోతే అనవసరమైన విమర్శలపాలు కావచ్చు. కుటుంబ పరిస్థితులు మీకు సంతృప్తినీయ గలుగుతాయి. రెండవ సగభాగంలో శ్రమించి పని చేయటంగాని, వినుగును పుట్టించే ప్రయాణాలు చేయటంగాని తప్పకపోవచ్చు కోర్టు విషయాలూ, స్పెక్యులేషన్ మినహా మిగిలిన అన్ని విషయాలలోనూ మీరు అభివృద్ధినే చూడగలుగుతారు. వృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ ఉన్నవారు వారివారి కార్యనిర్వహణలో అప్రమత్తులై మెలగవలసి ఉంటుంది.

కూపను

పేరు ....

జననస్థలము, సమయము, తేదీ ....

ప్రశ్న వ్రాయుచున్న సమయము. తేదీ ....

ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా ....

ప్రశ్న ....

(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో జతపరచండి)

భారతదేశానికి చెకోస్లావేకియా ఆర్థిక సహాయం

1964 మే 11న చెకోస్లావాకియా భారతదేశాల మధ్య జరిగిన ద్వితీయ ఆర్థిక ఒడంబడిక ననుసరించి చెకోస్లావాకియా మరొక 40 కోట్ల రూపాయలు అప్పు యివ్వడానికి అంగీకరించింది.

1959లో జరిగిన ప్రథమ ఆర్థికఒడంబడిక ననుసరించి యివ్వబడిన 40కోట్ల రూపాయల అప్పుతో యీ రెండు పనులు కొనసాగుతున్నాయి.

1) గాంధీలోని పాండ్రిపోర్జి కర్మాగారం లో కర్మాగారం మూడుదశలుగా నిర్మించబడుతూంది. ఇదివూర్తి అయితే సాలుకు 170.000 టన్నుల లైట్ మోటార్ వెహికిల్స్ టింగులు, పోర్జింగులు మరియు ఫ్రెస్సింగ్‌లో పనుల్ట్ టింగులు ఉత్పత్తి చేస్తుంది. 1968 జూన్ 1నుండే యిదివర్కొన్నిరకాల వస్తువులఉత్పత్తిచేయడంప్రారంభించింది

(2) రాంచీలో భారీయంత్రపరికరాల కర్మాగారం 3 ప్రథమదశలో సాలుకు 10,000 టన్నులసరకునూ రెండవదశలో దాదాపు దానికిరెండింతల సరుకునూ ఉత్పత్తిచేస్తుంది, తొలి దశలో అది అధునాతనమైన 22 రకాల భారీ యంత్రపరికరాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ కర్మాగారం 1966లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

3) హైదరాబాద్ వద్ద రామచంద్రపురంలో భారీవిద్యుత్ యంత్ర కర్మాగారం, ఇది రెండు దశలలో నిర్మించబడుతుంది. ఈ కర్మాగారానికి అవసరమైన యంత్రాలలో కొంత భాగం అప్పుడే చెకోస్లావేకియా నుండి పంపబడ్డాయి. ఈ కర్మాగారం 1965 లో ఉత్పత్తి మొదలు పెడుతుంది.

4) తిరుచిరాపల్లిలో హైప్రెషర్ బాయిలర్ కర్మాగారం; ఇది తొలి దశలో మొత్తం750 ఎమ్.డబ్ల్యు.అర్ బాయిల్లకు తగినన్ని బాయిల్లను సాలుకు ఉత్పత్తి చేస్తుంది. రెండవ దశలో ఉత్పత్తి దీనికి రెండింతలవుతుంది. పిటింగ్సు వుత్పత్తి యీ సంవత్సరాంతానికి మొదలవుతుంది. 1965 లో పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఇంతేకాక, బెంగుళూరులో నిర్మించబడుతున్న కేంద్ర యంత్ర పరికరాల విద్యాసంస్థకు చెకోస్లావాకియా యంత్ర సామగ్రినీ, సాంకేతిక విజ్ఞానాన్నీ యిస్తాంది. ఇది చెకోస్లావాకియా బహుమతిగా యిచ్చినసంస్థ. వచ్చేఏడాది యీ సంస్థశిక్షణ ప్రారంభిస్తుంది.

ఈ కర్మాగారాలవద్దగల శిక్షణ కేంద్రాలలో వందలకొద్దీ భారతీయ యువకులు తర్ఫీదు పొందుతున్నారు, ఇదికాక యిప్పటికే 200 మంది భారతీయ సాంకేతిక నిపుణులు చెకోస్లావాక్ ఫ్యాక్టరీలలో శిక్షణ పొందుతున్నారు. ఈ సంఖ్య క్రమంగా 700 అవుతుంది ప్రస్తుతం భారతదేశంలో, డిజైన్లు, యంత్రాలను అమర్చడం, ఉత్పత్తి ప్రారంభించడం మొదలైన వాటిలో తోడ్పడుతూ 200 మంది చెకోస్లావాక్ ప్రవీణులున్నారు. ఈ ప్రవీణుల సంఖ్య క్రమంగా 800 లకు పెరుగుతుంది.

ఇక ద్వితీయ ఆర్థిక ఒడంబడికననుసరించి చెకోస్లావాకియా భారతదేశానికి 40 కోట్ల రూపాయల అప్పు యిస్తుంది, ఈ 40 కోట్ల రూపాయల విలువగల యంత్రాలను దిగుమతి చేసుకుని భారతదేశం యీ అప్పులో కొంత భాగాన్ని 12 ఏండ్లలోనూ, మిగిలిన భాగాన్ని 8 ఏళ్ళలోనూ తిరిగి చెల్లిస్తుంది. అయితే భారతీయ సరుకులను ఎగుమతి చేయడంద్వారా భారతదేశం యీ అప్పు తీరుస్తుంది.

ఈ ద్వితీయ ఆర్థిక ఒడంబడిక ననుసరించి చెకోస్లావాకియా యీ దిగువ ప్రాజక్టులకుయంత్రసామగ్రినిపంపుతుంది

1. తిరుచురాపల్లిలోని హైప్రెషర్ బాయిలర్ కర్మాగారం విస్తృతి.
2. రామచంద్రపురంలోని భారీ విద్యుత్ యంత్ర కర్మాగారం విస్తృతి.
3. ఒకొక్కటి సాలుకు5000టన్నుల యంత్ర పరికరాల నుత్పత్తి చేయగల రెండు ప్లాంటులు.
4. ఒక అదనపు పాండ్రిపోర్జి ప్లాంట్.
5. ఒక థెర్మల్ విద్యుత్ కర్మాగారం దీని యంత్రసామగ్రిలో 80 శాతం రామచంద్రపురం కర్మాగారం సప్లయిచేస్తుంది.
(6) ట్రాక్టర్లూ, యాంత్రిక వాగళ్లు వుత్పత్తిచేసే కర్మాగారం.
(7) పై ప్రాజక్టులకు జిగ్సు,పరికరాలు, తదితర సామగ్రిసరఫరా.
(8) తిరుచిరాపల్లిలోని హైప్రెషర్ బాయిలర్ కర్మాగారం. రామచంద్రపురం కర్మాగారం. రాంచీలోని భారీ యంత్రపరికరాల ఫ్యాక్టరీ సిమెంటు ఫ్యాక్టరీలకై వాల్‌చంద్ పరిశ్రమలు వీటి ఉత్పత్తి కార్యక్రమానికై విడి యంత్రభాగాల సరఫరా.
(9) ఉభయప్రభుత్వాలూ అంగీకరించే యితర ప్రాజెక్టులకూ,కార్యక్రమాలకూకూడా సామగ్రి సప్లయిచేయబడుతుంది

ఈ సరుకులను పంపడానికి 1967 డిశంబరు 31 న చెకోస్లావాక్ విదేశ వాణిజ్య సంస్థలకూ, భారత ప్రభుత్వ అనుమతినిపొందే భారతీయ సంస్థలకూ మధ్య ఒప్పందాలు జరుగుతాయి.

లాభదాయకమైన ఆర్థిక సహకారం నెరవుకోవాలనే అభిలాషతో ఉభయ పక్షాలు వ్యవహరిస్తున్నందువల్ల యీ ప్రాజక్టుల నిర్మాణం సకాలంలో పూర్తి కాగలవని నమ్మకంగా చెప్పవచ్చును. తన వంతుకు చెకోస్లావాకియా చెకోస్లావాక్ భారత ఆర్థిక సంబంధాలయితోధిశాభివృద్ధికై శక్తివంచనలేకుండా కృషిచేస్తుంది.

(శివ పేజీ తరువాయి)

ధైర్యం చాలటంలేదు. కాని ఆమె సాహచర్యంలో పాతగాయాలన్నీ మరచిపోవాలని ప్రయత్నించి సఫలీకృతుడయ్యాడు వాసు.

ఆమెతోటిదే లోకం అనుకొన్నాడు. అందుకనే ప్రేమగూడ ఒకరకమైనపిచ్చి అని అంటారు. ఆ పిచ్చిలో ఎంతకో అంత చేస్తాడు. ప్రేమ పిచ్చి వున్నవాడి కన్న మామూలు పిచ్చివాడే నయం. వాడిచేత ఏదో అన్న భయాన్న చెప్పి పని చేయించవచ్చు. అట్లాగాదు ఈ ప్రేమ పిచ్చిలో చిక్కుకొన్న వాడికి. వాసు సుజాతతో జీవిత సుఖాన్నీ అనుభవిస్తూ, రాలిపోవు వళల డబ్బును సుజాతకోసం నీళ్ళల్లా ఖర్చు పెడుతున్నాడు వాసు చదువు మీద గూడ ఇదివరకటి శ్రద్ధ చూపించటంలేదు ఆమెయే అతను అతనే ఆమె అనే భ్రమలో పడిపోయాడు కాని ఆమాట అనుమానంతో గూడిన మాటయే.

ఆరునెలల పరీక్షలు అయిన తరువాత కలవుల్లో మద్రాసులోనే వుండిపోయాడు వాసు. ఇదివరకు కలవలు ఎప్పుడు ఇస్తారా? ఎప్పుడు ఇంటికి వెడదామా అని ఆలోచించే వాసు కలవుల ఇచ్చినా ఇంటికి వెళ్ళలేదు. కాలేజీలో క్లాసులు వున్నాయి అంటూ తప్పించుకొన్నాడు. తండ్రి అనుమానం కలగకపోలేదు. తండ్రిని. తమ్ముడిని చూడాలని వున్నా అక్కడకు వెడితే సుగుణ వుంటుందిగా, అని అనుకొంటూ తన కోర్కెను బలవంతంగా అణుచుకొన్నాడు వాసు. ప్రేమమూర్తి అయిన తండ్రి నుంచి, తమ్ముడి నుంచి సుగుణ మూలంగా అతను దూరంగా వుండటానికి ప్రయత్నిస్తున్నాడు. అంటే సుజాతకు ఎంత పట్టుదల వుందో మనకు అర్థం అవుతోంది. అతనిని తన ప్రేమ బంధంలో చిక్కుకొనేటట్లు చేస్తున్న సుజాత ఎంత బలవంతురాలో తెలుస్తోంది.

ఎప్పుడు లేనిది వాసు ఇంటికి రాకపోయేసరికి సుబ్బారావుగారికి అనుమానం తగిలింది. మనసులో ఏమివున్నా పైకి ఏమీ అనలేదు.

సుగుణ బాధ వర్ణనాతీతం-పరికోరి చేసుకొన్న భర్త చూచాయగా తననుంచి దూరమవటానికి ప్రయత్నిస్తున్నాడంటే వెనక బలవత్తరమైన కారణ ముంటుందని ఆమె ఆలోచించింది. కాని మధు సంరక్షణలో తన బాధను విస్మరించింది బి. యస్ సి. మొదటిసంవత్సరముచదువుతున్నాఅతనిలో ఇంకా చిన్నప్పటి గుణాలు పోలేదు. ఆడుతాడు, పాడతాడు. ఎప్పుడూనవ్వుతూ. ఎదుటివారిని ఎప్పుడూనవ్విస్తూ.నవ్విస్తూ. వుంటాడు. తండ్రి మద్రాసు బయలుదేరే సరికి అతనికి అనుమానం కలిగింది. ఇంత మంచి వదినను ఇక్కడ వదిలిపెట్టి ఎక్కడ వుంటున్నాడో, అన్నయ్య అన్న అనుమానపడ్డ అతన్ని వదిలిపెట్టలేదు.

* * *

మద్రాసువెళ్ళి ఆయన ఒకహోటల్లో దిగారు. ఆలోచించగా వాసు ఎవరికైనా ప్రేమిస్తున్నాడేమో అన్న ఆలోచన తట్టింది ఆయనకు. తట్టిందే తడవుగా బట్టలు మార్చుకొని రూమ్‌కి కాళంచేసి క్రిందకు వచ్చారు. టిఫిన్ తీసుకొంటూ వుండగా ఆ రూమ్‌లోనే రెండు బల్లల తరువాత కాఫీ త్రాగుతున్న మోహన్‌కనిపించాడు ఆయనకు. మోహన్ వారికి దూరపు బంధువే కాకుండా వాసుకు ప్రాణ స్నేహితుడు. వాసు పెళ్ళిలో పెత్తనంఅంతా అతనిదే. అతనిని చూచిందే తడవుగా "మోహన్!" అని అంటూ ఆనందంగా పిలిచాడు. అప్పుడే కాఫీ త్రాగటం పూర్తిచేసి. కప్పు సౌసర్ పైన పెడుతున్నవాడల్లా "ఎవరా?" అని వెనుతిరిగి చూచాడు. కప్పు బల్లమీద వుంచి సంతోషంతో ఆయన దగ్గరకువచ్చి నమస్కరించాడు మోహన్. ఆయనకు ఎదురుగావున్న కుర్చీలోనే కూర్చొన్నాడు.

అతనుగూడ వాసు పరిస్థితి విషమిస్తోందని తెలుసుకొని ఇంటికి ఉత్తరం వ్రాద్దామనుకొంటున్నాడు. కాని అది గనుక సుగుణ చేతిలో పడితే ఆమె జీవితం ఎట్లా వుంటుందో చెప్పలేము. అని విరమించుకొన్నాడు. కలవు పెట్టి వూరికి వెడుదామనుకొంటూంటే ఆయనే వచ్చారు.

"ఏమిటి విశేషాలు మోహన్?" అని నవ్వుతూ ప్రశ్నించారు సుబ్బారావుగారు. కాని దాని వెనుక విషాదందాగి వున్నదని అతను గమనించక పోలేదు.

"ఏమున్నాయండీ ! మీకు తెలియని విషయాలు," అని అంటూ "పని మీద వచ్చారా !" అంటూ సంభాషణను తప్పించ చూచాడు మోహన్.

"అదిగాదు మోహన్! నీకు వాసును గురించి ఏమైనా తెలుసా?"అని ప్రశ్నించారు సుబ్బారావుగారు.

"నేను చదువుమాని వుద్యోగంలో చేరినా అప్తమిత్రుడు డిగ్రీకోర్సు అవడంతోటే విడిపోతాము అని అనుకొన్న మేము తిరిగి ఇద్దరం ఇక్కడే వుండటం జరిగింది. అసలు విషయం మీ దగ్గర దాచి ప్రయోజనంలేదు. ఇక్కడ వాసు సుజాత అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. ఆమె తోటిదే లోకం అని అంటున్నాడు. ఎంత చెప్పినా వినటం లేదు," అని బాధగా కొడుకు విషయం ఆ తండ్రికి తెలియపరచాడు మోహన్.

"మరి పైప్రేమే క్లాసులు వున్నాయంటున్నాడు ?" అని ప్రశ్నించారు సుబ్బారావుగారు.

ప్రేమలో పడితే మారిపోవటం అసహజం కాదు గా, కలవుల్లో ఇక్కడ వూరికనే వున్నాడు. మొన్న నేను ఇదేప్రశ్న వేస్తే సమాధానం లేదు." అని అన్నాడు మోహన్.

"నాకు వాడిరూమ్ తెలియదు. గుర్తు చెపుతావా?"అని ప్రశ్నించారు సుబ్బారావుగారు.

"దానికేం. నేను మిమ్మల్ని వాడి రూమ్‌దగ్గర దిగబెడతాను నేను గూడ వస్తే పరిస్థితిని పసిగట్టి నన్ను అనుమానిస్తాడు వాసు." అని అంటూ హోటల్ బయటకు వచ్చారు ఇద్దరూ

* * *

"సుబ్బారావుగారిని వాసు రూమ్ దగ్గర దిగబెట్టి తనదారిని తాను వెళ్లిపోయాడు మోహన్.

ఆయన తలుపు తట్టాడు. "ఎవరూ?" అంటూ ప్రశ్న వినిపించింది ఆయనకు ఆయన గొంతునుబట్టి వాసు అని గ్రహించాడు

"నేను' నీ తండ్రిని," అని సమాధానం చెప్పాడు.

"వస్తున్నాను," అని అంటూ తలుపు తీసేసరికి గుప్పుమని సెంటువాసన కొట్టింది, లోనికి నడిచేసరికి అడవాళ్ళ చెవులు కనిపించాయి తన అనుమానం సరి అయినదే అనుకొని కుర్చీ మీద కూర్చున్నాడు.

"మంచినీళ్లు కావాలా నాన్నా?"అని అంటూ ప్రశ్నించాడు వాసు ఎట్టకేలకు.

లోనికిపోయి గాజుగ్లాసులో నీళ్ళు తెచ్చిపెట్టాడు వాసు. లోనికిపోయిన సమయంలో గాజుల శబ్దం వినవచ్చింది సుబ్బారావుగారికి.

చేతికి అందివచ్చిన కొడుకు ఇంత ప్రయోజకుడై నాడనియనహృదయం బాధతో కుమిలింది.

చేతికి అందివచ్చిన మంచి నీళ్లు త్రాగాడు.

"క్లాసులు జరుగుతున్నాయా ? ఎట్లా వుంది చదువు ?" అని ప్రశ్నించారు సుబ్బారావుగారు.

"జరుగుతున్నాయి నాన్నా. మధ్యాహ్నం రెండింటికి" అని సమాధానం చెప్పాడు. వాసు మనస్సులో బాధపడుతున్నాడనీ. కాని గత్యంతరం లేక పోయింది.

"వాసు!" అన్న గొంతు గంభీరంగా ప్రతిధ్వనించింది ఆ గదిలో ఒక్కసారి వులిక్కి పడ్డాడు వాసు.

"వాసు! నీవు ఎంత చాచినా విజయం బయట పడక మానదు. చిన్నప్పుడైతే తిట్టి కొట్టి దారిలోకి తేవచ్చు. కాని అస్థితి ఏనాడో దాటి పోయింది. నేను నీకు చెప్పేస్థితిలో లేను. కాని కన్న తండ్రి,ఒక రక్తాన్ని పంచుకొన్న పుట్టిన తమ్ముడు, కట్టుకొన్న భార్య వున్నారని మర్చిపోకు." అని గంభీరంగా అలుపెరగని ఆయన మాటలు చెవిన బడినా వాసుకు వివాదం దాగి వున్నదని అతను గ్రహించలేకపోలేదు.

ఆయన ప్రేమకు లొంగి పోయినా బాగుండేది కాని అవిధంగా జరగలేదు. తండ్రికోసం అయినా విషయం చర్చించటానికి అతనికి ధైర్యం చాలటంలేదు.

"ఏమంటావు?" అని తిరిగి ప్రశ్నించారు సుబ్బారావుగారు.

సమాధానంగా తలవంచుకొని నిలబడ్డాడు వాసు. అదికాదు బాయబా ! అన్నీ తెలిసినవాడివి, నేను నీకు చెప్పనవసరం లేదనుకొంటున్నాను. చెప్పవలసినదిగూడ ఏమీలేదు. కాని సుగుణకు ఇవి ఏమి తెలియవు. దానిని బాధపెడితే నీకు ఒరిగేదేమీ లేదు." అని గద్గదంగా అన్నారు సుబ్బారావుగారు.

కళ్ళతోడుతీసి కళ్లు తుడుచుకుంటూ "ఆ అమ్మాయిని పిలు." అని ఆజ్ఞాపించారు. సాధ్యమయినంత గాంభీర్యాన్ని ఎరువు తెచ్చుకొంటూ.

"ఎవర్ని? అని అన్నాడు. వాసు వణకుతున్న గొంతుతో,

"ఎవర్నా? లోపలకు పన్ను వెళ్లమంటావా?" అని లోనికి వెళ్ళటానికి కుర్చీనుంచి లేవటానికి ప్రయత్నించాడు.

"తీసుకువస్తా" అని అంటూ ఇంకలోనే లోనికివెళ్ళాడు వాసు.

"నమస్కారం" అన్న పిలుపు ఈ లోకంలోకి వచ్చింది ఆలోచనలను పాలద్రోలుతూ. తల పైకి ఎత్తాడు. ఒక్కచూపులో అంతా గ్రహించాడు.

ప్రేమ అన్నది మనస్సుకి సంబంధించిందిగాని శరీరానికి గాదు. అది ఆకర్షణకు చాల దూరంగా వుంటుంది. ప్రేమికులను విడదీస్తే పాపం అని అంటారు. కాని ఈవాటి యువతీ యువకులు ఆకర్షణకు లొంగేదానినే ప్రేమ అంటూఅనితిననుల చేసేవారిని విడదీసి వారు సక్రమ మార్గంలో నడిచేటట్టు చూడాలి.

తెల్లటి టెర్లిన్ చీరమీద. నల్లటి ట్వింకిల్ టెర్లిన్ బౌజు వేసుకొన్నది సుజాత. లోపల కాటన్ లంగాలోనుంచి అవయవాల తీరు స్పష్టంగా కనిపిస్తోంది. జాడీలో బిగించిన పుష్పాలు ఆమె వయసు సువ్యక్తం చేస్తున్నాయి. నిర్లజ్జంగానేనుకొన్న పమిట ఒకచోట నిలబడటంలేదు.

ఆమెను చూచి సంగతి అర్థంచేసుకొన్నారు. యౌవ్వనంలో ఆవేశం అధికం. ఆవేశంలో ఎన్ని పనులుచేస్తారో అన్ని పనులు చేస్తున్నాడు వాసు.

"నీ పేరేమిటి?" అని ప్రశ్నించారు సుబ్బారావుగారు. ఆయన కంఠంలోని గాంభీర్యానికి ఒక్కసారి చలించింది. సుజాత.

"సుజాత" అని సమాధానంచెప్పింది.

"మా వాడికి పెళ్ళి అయిందని తెలుసా?" అని ప్రశ్నించారు సుబ్బారావుగారు.

"ఆ"

ఒక్కసారి వులుక్కిపడ్డాడు వాసు.

"తెలిసే వస్తున్నావన్నమాట."

"అంటే మీ వుద్దేశ్యం?" అని కోపంగా ప్రశ్నించింది సుజాత.

"తెలిసి గూడ చేస్తున్నావంటే అందులో నిన్ను అనవలసిన అవసరంలేదు. అక్కడ సుగుణ బాధపడుతుంటే వీడు ఇక్కడ కులుకుతున్నాడు. దానినిచూడటానికి ఇష్టంలేకగా రాలేదు" అని అన్నాడు సుబ్బారావుగారు.

"కాదువాన్నా" అంటూ అడ్డుచెప్పబోయాడు.

"అబద్ధం నాకు తెలిసిందనేగా నీ బాధ. కాని కన్న తండ్రిని మోసగిస్తావనుకోలేదు" అని కోపంగా అంటూ కొడుకు వైపుతిరిగారుసుబ్బారావుగారు.

"అమ్మాయి!" అంటూ సుజాత వైపు తిరిగారు సుబ్బారావుగారు.

"నా కొడుకును నాకు కాక

చిత్రభూమి

"ఫరియాద్" సమీక్ష :

ఉదాత్త ఆశయాలను ప్రబోధించే ఉత్తమ చిత్రం

దర్శకుడు కేదార్ శర్మ నిర్మించిన సరికొత్త చిత్రం "ఫరియాద్" మొన్న శుక్రవారంనాడు ఆంధ్రదేశంలోవిడుదలయింది.

సమాన దృష్టితో భగవంతుడు అందర్నీ సృష్టించినా, స్వార్థంతో ఆ దైవ మానవుడు జాతి, కులం, గొప్ప, బీద అనే కారణాలను సృష్టించుకున్నాడు. వీటివల్లే మనిషిలో మానవత్వం నశించి ద్వేషం ప్రబలతోంది. ధైర్యంచేసి ఎవరైనా వీటిని ఎదిరించి నడుస్తున్న రైలు లోంచి దూకి తీవ్రగాయాలకు గురవుతుంది మంజు. అంతకముందు, కుల భ్రష్టుడయినాక మహాంతి స్థానాన్నలంకరించడానికి వీలు లేదని, దేవ్ మోసం చేశాడని సభానాదులు కోపావేశంతో అతన్ని గాయపరుస్తారు. భార్యాభర్తలిద్దరూ శాకశాఖీయులుగా ఒకే వైద్యశాలలో చికిత్సకు రావడంతో తిరిగి కలుసుకుంటారు. వారి పవిత్రప్రేమకు విజయం సిద్ధిస్తుంది.

నిర్మాణం, దర్శకత్వం గాక కథను, సంభాషణలను కేదార్ శర్మ స్వయంగా వ్రాశారు. సంభాషణలుచాలా చక్కగా వున్నాయి.

అశోక్, జెబ్ రెహమాన్ అనే కొత్త జంట ఈ చిత్రంలో పరిచయం చేయబడినారు వీరికి మంచి భవిష్యత్తు వుందనడంలో సందేహం లేదు. ఇతర నటీనటులు:అచలా, గ్యానివజాని, గోపాల్ సైగల్, బేలాబోస్, దలీప్ దత్, అప్సర, తుషితన్, సయిదా, నజ్మా.

స్నేహాల్ సంగీతం అంత చెప్పుకోతగ్గట్టు లేదుకాని ఒకటి రెండు పాటలు బాగున్నాయి. డి. సి. మెహతా ఛాయాగ్రహణం చాలా సహజంగా వుంది.

ఒక ప్రబోధాత్మకమైన చిత్రాన్ని కొత్త నటీనటులతో వీలైనంత వాస్తవంగా చూపించడానికి కేదార్ శర్మ "ఫరియాద్" చిత్రంలో చేసిన యత్నానికి అభినందించాలి. (ఫార్సీ)

నటి జెబ్ రహమాన్

వట్టయితే ఆదిలో కొన్ని ఇబ్బందులు కలిగినా, చివరకు విజయాన్ని సాధించగలడని దర్శకుడు "ఫరియాద్" చిత్రంలో నిరూపించడానికి ప్రయత్నించారు.

శుద్ధక్షోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో ఒక మహాంతి కుమారుడిగా జన్మించిన దేవ్ దత్ అనే యువకుడు ఇరవయ్యవ శతాబ్దంలో యువకుడుగా తన పూర్వాచారాలను సదాపాటిస్తూంటాడు. తల్లి అతన్ని ఉన్నత విద్యాభ్యాసానికి బొంబాయి పంపుతుంది. కాలేజీలో అందరూ అతనిపట్ల మాయకత్వాన్ని గేలిచేస్తూంటారు. కాలేజీలోనే మంజు అనే అమ్మాయి అతన్ని ఆదరించేది. ఆమె వంటకాన్ని పాటించి పాత పద్ధతులకు స్వస్తిచెప్పి నాగరిక జీవితంలో అడుగు పెడతాడు. మంజు స్వతహాగా ఒక హరిజనునికి జన్మించినా, ఒక క్రిస్టియన్ ఆమెను పెంచుకుంటూంటాడు. మంజు, దేవ్ దత్‌ల స్నేహం ప్రేమగా మారి ఇద్దరూ వివాహం చేసుకోడానికి నిశ్చయించుకుంటారు. వీరి సహపాఠి జాలీ అనే అతను మంజుమీద కన్నువేసి ఎలాగయినా ఆమెను చేబట్టాలని యత్నిస్తూంటాడు.

మంజు పెంపుడు తండ్రి హఠాత్తుగా మరణించడంతో చదువుకు ఉద్వాసన చెప్పుతుంది. దేవ్ దత్ ఇంటికివెళ్లి ఒక పథకం పన్ని మంజును పిలిపించి తల్లిని ఒప్పించి వివాహం చేసుకుంటాడు. మంజు హరిజనయువతన్న విషయం దేవ్ తల్లికి తెలియదు. వీరి వివాహం విషయం తెలుసుకున్న జాలీ దేవ్ ఇంటికి వస్తాడు. వారి సంసారంలో చిచ్చుపెట్టడానికి ఉపాయం పన్ని మహాంతిగా దేవ్ సభతీర్చివున్న సమయంలో మంజు కులంగంగతి దేవ్‌తల్లికి తెలియజేస్తాడు. ఫలితంగా మంజుఇంటినుంచి గెంటివేయబడుతుంది. దారీతెన్నూ కానక ఆమె తిరిగి బొంబాయికి వలసవస్తుంది. జాలీ ఆమెను వెంబడిస్తాడు. అతన్ని చూసి

1963 లో విడుదలైన చిత్రాలలో ఉత్తమ చిత్రంగా మద్రాస్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారిచే ఎన్నికోబడిన రాజ్యం పిక్చర్స్ నిర్మాణాల రజతోత్సవం ఆగస్టు 22 వ తేదీన మద్రాసులో జరిగినప్పటి దృశ్యం దీనిలో (కుడి నుంచి ఎడమకు) శ్రీమతి లక్ష్మీరాజ్యం, రచయిత శ్రీ సముద్రాల (సీనియర్) శ్రీ ఎన్ త్రివిక్రమరావు, అర్జున, బృహన్నల పాత్రధారి ఎన్. టి. ఆర్. లను చూడవచ్చును.

"రామదాసు"

కారణాంతరాలవల్ల ఎంతో కాలంగా పూర్తికానటువంటి చిత్రం వి. ఎన్. ఫిలిమ్స్ వారి "భక్తరామదాసు" చిత్రాన్ని అతిత్వరలో పూర్తిచేసి విడుదల చేయడానికి చమ్రియాటాకీస్ వారు ఎట్టకేలకు పూనుకున్నారు. ఎన్. ఎన్. భట్ ఆధ్వర్యంక్రింద నిర్మాణం జరుగుతోంది. ఇందులో రమారమి ముప్పయిపాటలున్నాయి ఇందులో నాగయ్య, కన్నాంబ, గుమ్మడి, లింగమూర్తి, ఎ. వి. సుబ్బారావు, నరసరాజు, రామకర్మ, డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు, రాజశ్రీ, సి. ఎస్. ఆర్, పసల సూర్యచంద్రరావు, సూర్యకుమారి, పేకేటి. బ్రహ్మాయ్య, చదలవాడ, బుచ్చేంద్రమణి, రామన్నపంతులు, పంగర, శివరామకృష్ణయ్య నటిస్తున్నారు. నాగయ్య, అశ్వర్థామ, ఓగిరాల, ఎమ్ డి, పార్థసారథి, హెచ్. ఆర్. పద్మనాభశాస్త్రి ప్రభృతులు సంయుక్తంగాసంగీతం సమకూర్చారు. పాటలను మహమ్మదీరఫి, ఎస్. రాజలక్ష్మి, కమలాదేవి, పిఠాపురం, ఎస్ జానకి, జమునారాణి, మాధవపెద్ది ఎస్. ఎల్. జ్ఞానసరస్వతి పాడారు. కెమెరా కె.ఎస్. ప్రసాద్, రెహమాన్. మోజీ, రాజగోపాల్, జాగీర్దార్; కళను రామరాజు తోట, అమ్మైయ్యప్పన్, డాన్సులను వెంపటిచిన సత్యం, సంభాషణలను సీనియర్ సముద్రాల పర్యవేక్షణలో యడవల్లి లక్ష్మీనారాయణ, మల్లాది సత్యహారాయణ నిర్వహించారు.

రాజధానిలో బి. ఏ. సుబ్బారావు చిత్ర నిర్మాణం

"వల్లటూరిపిల్ల," "శీవ్మ" మొదలైన హిట్ చిత్రాలను నిర్మించిన సుప్రసిద్ధ నిర్మాత శ్రీ బి ఏ. సుబ్బారావు త్వరలో హైదరాబాదుకు తమ మకాంనుమార్చనున్నారని తెలుస్తోంది విదు శ్రీ సాంధీస్టూడియోస్‌లో "సతి సక్కుబాయి" చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. పాత్రి ముఖ్యపాత్రి నిర్వహించవచ్చు. నాగేశ్వరరావు కూడా ఈ చిత్రంలో నటిస్తారట. ప్రస్తుతం వ్రాతపనులు చురుకుగా జరుగుతున్నాయి

* * *

జెమినీవారితెలుగుచిత్రం

చాలా రోజులు తర్వాత జెమినీ పిక్చర్స్‌వారు తెలుగుచిత్ర నిర్మాణానికి పూనుకుంటున్నారు. వీరు ఇప్పుడు తీసేది సాంఘికచిత్రం, కథను ఆచార్య ఆత్రేయ వ్రాస్తున్నారు. పాటలను కూడా వీరే వ్రాయవచ్చు. ఎస్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు రేలంగి, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ నటిస్తా తమిళ రంగంలో సుప్రసిద్ధులైన విశ్వబాధన్. రామమూర్తి మొదటిసారిగా ఈ చిత్రానికి సంగీతం సమకూర్చుతారు. వేదాంతంరాఘవయ్య దర్శకత్వం వహిస్తారు. నిర్మాత ఎస్. ఎస్. వాసన్.

* * *

"తోడూ-నీడ"

విజయభట్ ముపీసీవారు నిర్మిస్తున్న "తోడూ-నీడ" షూటింగు గత వారం విజయి వాహినీ స్టూడియోస్‌లో కొంత జరిగింది. ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు షూటింగులో పాల్గొన్నారు. ఈ నెలాఖరుకు తిరిగి ఆరంభమవుతుంది. ఇందులో జమున, రమణారెడ్డి, గీతాంజలి, నాగభూషణం రామకృష్ణ, నాగయ్య, బేబిషీలా నటిస్తున్నారు. ఎస్. ఎన్. భట్ ఎ. రామిరెడ్డి కలసి నిర్మిస్తున్న "తోడూ-నీడ"కు ఆదుర్తి దర్శకుడు. సంగీతం కె. వి మహాదేవన్ సమకూర్చారు. పాటలను ఆత్రేయ, సంభాషణలను సముద్రాల జూనియర్ వ్రాశారు. ఛాయాగ్రాహకుడు ఎమ్. కె రాజు, కళను ఎస్. కృష్ణారావు నిర్వహిస్తారు. కూర్పు టి. కృష్ణ.

* * *

"దాగుడుమూతలు" వెండితెర నవల

డి. వి. యస్. వారి "దాగుడుమూతలు" చిత్రం వెండితెర నవల వెలువడింది. రచన ఆదుర్తి నరసింహమూర్తి: 52 పేజీలు వెల 60 పైసలు:

భరణీవారి "వివాహబంధం"లో ఎన్. టి. రామారావు, భానుమతి

తిరుగుడు తలపులు

(8 వ పేజీ తరువాయి)

పై పరిత్యం అని చెప్పుకోవచ్చు.

అసలు ఈ రోజుల్లో మేజిక్ గారడీ చాలా అవసరం. ఏదో భుక్తికోసం దాన్ని వ్యాపారంగా చేసుకునే వాడు ఎవరికీ ప్రమాదం చేయడు. వ్యాపారం చేసుకునే వాడు యింకా బాగుపడాలనుకుని గారడీ నేర్చుకుంటే చాలా ప్రమాదకరం. రాజకీయ వేత్తలకు గారడీ తెలిస్తే ప్రత్యర్థులచేత కూడా ఓటు వేయించుకోగలరు. దుర్మార్గుడు బలవంతంగా ఏ స్త్రీనైనా పొందగలడు- దొంగ వ్యాపారాలు బంగారం, కరెన్సీ నోట్లు సృష్టించగలరు. నియంతలు రాజ్యాలు ఆక్రమించేయగలరు. కోడళ్లు అత్తలను దాసీలుగా మార్చగలరు. కష్టపడి పనిచేయకుండా ఎవరికైనా పదేనా లభ్యంకాగలదు. చదవక్కర్లేకుండా విద్యార్థులు పరీక్షలు ప్యాసవగలరు- గుర్తింపుచాలలో కావలసిన గుర్తింపు నెగ్గి రూపాయిలు వర్షంలా రాలగలవు- అనేక లాభాలు.

ఒక్కొక్కసారి తన శక్తికిమించిన మరొక మంత్రివేత్త. గారడీవాడు. కాని సభలో వుండే అసలు గారడీవాడు తెల్లముఖం వేస్తాడు- ఎవరో అప్రభువైకి వచ్చి రక్షించమని ప్రాధేయపడతాడు. ఒకసారి యిలాగే ఓ గారడీవాడు తన కొడుకును మాయంచేసి తెప్పించేలా తన శక్తి పారలేదు సభలో మరో మాంత్రికుడు అదికట్టేశాడు చివరకు వారు రాజీపడి, కొడుకును తెప్పించారు.

జాతకం అంటే ఎంత పిచ్చో, గారడీ అంటే అంతపిచ్చి సామాన్య ప్రజల్లో అది చాలా వరకు వినోదం- అజ్ఞానం కంటె నేటి మేజిక్‌ల్లో ట్రిక్కులు ఎక్కువ. నిజం గారడీ కక్కువ ట్రిక్కులు ఎవరైనా సాధనవల్ల నేర్చుకోవచ్చు- కాని అసలు మాంత్రికశక్తి పెంపొందించుకోవడం చాలా కష్టం పెంపొందించుకున్నా, దాన్ని లక్షిట్టుకుని నిగ్రహించుకోడం ఒక కళ.

ఈ నెల 5వ తారీకున రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని జన్మదినోత్సవం జరిగింది. వారు బహుళ ప్రచారంగల ఉపాధ్యాయులు, విద్యావేత్త, పండితులు. భారతీయ తత్వశాస్త్రాన్ని విదేశాల్లో విశేష ప్రచారంచేసిన వ్యక్తి. అలాంటి ఒక ఉపాధ్యాయుడు దేశంలోని అత్యున్నత పదవిని అధిష్ఠించగలగటం ఉపాధ్యాయవర్గానికి గర్వకారణం. కనుక ఆయన జన్మదినోత్సవాన్నే ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించటానికి, 5 కోట్ల నిధిని సేకరించటానికీ, ఆనాడు తమగోడు చెప్పుకోటానికి అవకాశంగా దేశవ్యాప్తంగా సభలూ ఉత్సవాలూ జరిగాయి. మంచిదే.

మనం సమాజంగా ఎక్కడ ఎవరినోట విన్నా ఉపాధ్యాయులపై సానుభూతి, పొగడ్త కనిపిస్తుంది. ఆర్థికంగా వారు నిసాపరులే కాక కూడా బాధలు పడుతున్నారనీ, జీతాలు పెంచాలనీ, సౌకర్యాలు ఎక్కువ చెయ్యాలనీ, పని గంటలు తగ్గించాలనీ, ఉపాధ్యాయుల పిల్లల నిష్పత్తి తగ్గాలనీ- యింకా కొల్లలుగా వింటున్నాం. అవన్నీ నిజమే వివేకాన్ని అందించే ఉపాధ్యాయునికి కనీస సౌకర్యాలు లేకపోవటం శోచనీయం వారిని అశ్రద్ధచేసిన జాతి బాగుపడదు అయినా వారు చిన్నచూపు చూడబడుతున్నారు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాటలు,ప్రభుత్వం అందరూ ఉపాధ్యాయుడినే వేలెత్తి చూపుతున్నారు. దీనికి కారణం ఎవరు? ప్రమాణాలు పడిపోవడానికీ, క్రమశిక్షణ లోపించటానికీ కిటుకు ఎక్కడవుంది?

మన గతం

1947 కు పూర్వం ప్రతివర్గంలో పట్టుదల కనిపించేది. దేశం పరాయి వాళ్ళ క్రింద వుండటం వలన కాబోలు అందరూ అకుంఠిత దీక్షతో తమ కర్తవ్యాన్ని నిర్వహించారు అందుకనే "సామ్రాజ్యవాదుల, వలసవాదుల" విద్యావిధానం నుండే జాతీయ నాయకులు, విద్యావేత్తలు శాస్త్రజ్ఞులు-ఒక్కటేమిటి అన్ని రంగాల్లో దిట్టలు తయారయ్యారు. ఉపాధ్యాయవర్గం తీసుకున్నా అంతే. కూచి నరసింహంవంటి

ఉపాధ్యాయులు:ప్రమాణాలు నైతికస్థాయి

ఉపాధ్యాయులు అన్ని తరాలవారికీ మేంతెప్పేది చాలా అనే ధోరణి ప్రబలింది. ఒక పాఠశాలలో ఉపాధ్యాయులందరూ వేళకువచ్చి పాఠాలు చెప్పి, పరీక్షలు నిర్వహిస్తే వారిని కాదని విద్యార్థులు కాపీకొట్ట గలరా! చిత్తశుద్ధిగా వున్న ఉపాధ్యాయుణ్ణి వేలెత్తి చూపగలరా? ఇంకా ఆ నైతికబలం పోలేదు. కాని ఆ నైతిక సత్తాగలవారే కరువయ్యారు. అందుకే దేశం పోవలసినంత ముందుకు పోవటం లేదు.

కార్మిక సంస్థలా?

ఉపాధ్యాయుల సమావేశాల్లో విద్యేతర విషయాలపై ఆసక్తి హెచ్చు. కావాలంటే పరిశీలించండి. ఎప్పుడో వి. వి. రాఘవాచారిగారి వంటి వారినో ఆరితేరిన వ్యక్తులు ఆనాటి విద్యావిధానంలో నుండి వచ్చారు. వారిలో చాలామంది గతించారు. ఇంకా అదృష్టవశాత్తువున్నవారు నేడు మన పాలకులుగా వున్నారు.

నేడు ఎక్కడ చూసినా పట్టుదల శూన్యం. సులభ మార్గాన్వేషణ జాస్తి అవి అక్రమ మార్గాలే చదువులేదు. క్రమశిక్షణ లోపించింది. ప్రమాణాలు పడిపోయాయంటున్నారు. ఎందుకు? స్వాతంత్ర్యానంతరం దిగజారిపోయామా?

నేటి విధానాలు

వృత్తిరిత్యా గుమస్తాలకు ఉపాధ్యాయులకూ చాలా తేడావుంది. సక్రమ పాలనకు సమర్థులైన ఉద్యోగులవసరం. కాని జాతిజీవగ్రసిలబెట్టేదిఉపాధ్యాయ వర్గం. కాని ఉపాధ్యాయవృత్తిపై జిజ్ఞాసగలిగి ప్రవేశించిన వారెందరు? పోనీ ఉద్యోగాలిచ్చే వారైనా ఈ విషయాన్ని పాటిస్తున్నారా? బ్రతుకుతెరువుకోసం ఉపాధ్యాయ వృత్తిని స్వీకరిస్తే భాగీలు నింపటంకోసం అధికారులు కక్కుర్తి పడుతున్నారు. వృత్తిలో ఉంటూనే వేరే ఉద్యోగాన్వేషణ చేయటం నేటి ఉపాధ్యాయులకు పరిపాటి వారుచేసే ఉపాధ్యాయ వృత్తి కేవలం సంధికాలంలో ఆధారమే. అలాంటి వారి చేతుల్లో భావిభారత పౌరుల్ని పెడుతున్నాం! డిగ్రీని బట్టి గాక అర్హత, జిజ్ఞాసనుబట్టి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశం యివ్వటం జరగదా? జరగనంతకాలం దిగజారుడు జరుగుతూనే వుంటుంది.

ఉపాధ్యాయవృత్తి చేసే వ్యక్తులకు ఒక ప్రశ్న. ఉద్యోగంచేస్తున్నారుకాబట్టి, ఏదో కొంత జీతం స్వీకరిస్తున్నారా? జీతంకోసమే వృత్తిలో [illegible] ఇక్కడ ప్రధానమైన తేడావుంది విచిత్రమేమంటే వృత్తికి తమకు గౌరవం లేకపోవటం! ఉపాధ్యాయునికి ఎంత జీతం వస్తుందనేది - ఎవరెంత వాదించినా-ద్వితీయ స్థానాన్నే ఆక్రమిస్తుంది. ప్రభుత్వం మాకు తక్కువ జీతాలిస్తున్నదిగనుక, మేము పుణ్యకాలం వదోరీతిగా గడిపి బెల్ ఎప్పుడు అవుతుందో బిల్ ఎప్పుడు వసుందోనని ఎదురుచూస్తామనే ధోరణి దేశద్రోహం ఎక్కువ జీతాలు, సౌకర్యాల కోసం పోరాడండి. కాని, జాతి జీవనానికి మూలకారణమైన విద్యను అశ్రద్ధ చెయ్యొద్దు

విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గిపోటానికి, ప్రమాణాలు క్షీణించటానికి అనేక యితర కారణాలు తోడ్పడొచ్చు. ప్రభుత్వ విధానం సరైనదికాకపోవచ్చు. ప్రభుత్వ విధానం అంటే ఎవరి విధానమూ కాదు గనక, అందరూ మొక్కుబడివలె కానిచ్చాలనైనా కార్యక్రమాన్ని చూపించవచ్చు. సంఘం. తల్లిదండ్రులు, విద్యార్థులు, అధికారులు యిందుకు కొంత దోహదం చెయ్యొచ్చు కాని క్రమశిక్షణ పోటానికీ. ప్రమాణాలు పడిపోటానికీ ప్రధాన కారణం ఉపాధ్యాయులు. చక్కగాబోధించే ఉపాధ్యాయునికి. చిత్తశుద్ధితో పనిచేసే ఉపాధ్యాయునికి గౌరవంవుంది. విద్యార్థులు భయపడతారు. అలాంటి ఉపాధ్యాయులున్న చోట నేటికీ ఈ సమస్యల తలెత్తటం లేదు. కాని వేడు చిత్తశుద్ధి లోపించింది. ఆందోళన చెయ్యటంలో కనబరచే ఆసక్తి, అధ్యాపక వృత్తిలో లేదు. వారిచ్చే జీతాలకు సంస్కరణలకు వినియోగించుకున్నది. ఇదే ప్రజాస్వామ్య విధానంలోని విశిష్టత. మన నాయకుల్ని అరెస్టులు చేస్తున్న రోజులలో దివానుగారున్న సర్ సి. పి. ని ఆనాటి వైస్‌రాయి తన సలహాసంఘంలో రక్షణశాఖ సలహాదారుగా వేసుకున్నారు. దేశం స్వతంత్రమయి పలేల సంస్థానాల్ని దేశంలో విలీనం చేస్తున్నప్పుడు తిరువాన్కూరు స్వతంత్రరాజ్యమని మొట్టమొదటగా ప్రకటించింది. సర్ సి. పి. అయినా ఆయన సేవలను స్వతంత్ర భారత ప్రభుత్వం వినియోగించుకున్నది. మానవ చరిత్రకు దౌర్జన్యరహితంగా మలచటానికి, గొప్ప సహనంతో సదవకాశాలు కల్పించటానికి ప్రజాస్వామ్యములోనే వీలవుతుందిగాని మరో వ్యవస్థలో కాదు. సముద్రంలాగ గంభీరంగా ఆందర్నీ ఆదరిస్తుంది ప్రజాస్వామ్యం. సమిష్టి ప్రయోజనాల్ని సాధించటంకోసంఎన్నో దృక్పథాలు కలిగివున్న వ్యక్తుల్ని కూడ గట్టుకు పోవటం అన్నది ప్రజాస్వామిక వున్న మనవంటి నేశాల్లోనే సాధ్యము

(ఇంకా వుంది)

ఎన్. భూలపాణి

మిల్టన్ వ్రాసిన ప్రత్యక్షరం పఠించారన్నమాటే. ఈ విధంగా ప్రతిరంగంలోనూ ఆరితేరిన వ్యక్తులు ఆనాటి వారినో మినహాయిస్తే, విద్యా విషయాల ప్రసక్తి వుండదు. ఇతరేతర విషయాలు అధిగమించినవయ్. కారణం? అవంటే ఉపాధ్యాయులకు ఇష్టం.

(మిగతా 8 వ పేజీలో)

జీవిత వలయాలు

(4 వ పేజీ తరువాయి)

రోజులు సెలవుపెట్టి వాసుతో బయలుదేరాడు.

మోహన్ వాసుని ఇంటి దగ్గర దిగబెట్టి మళ్ళానే వెళ్ళి పోయాడు. హఠాత్తుగా వచ్చిన కొడుకుని చూచి ఆయన ఆశ్చర్య పోయారు కానిఆయన పనిమీద వేరే వూరు వెళ్ళారు కొడుకు వచ్చిన మళ్ళాడు.

రెండు రోజుల తరువాత తిరిగి వచ్చాక సుబ్బారావుగారు"మామయ్యా ఆయన ప్రొద్దుటినుంచి తలుపు తీయటం లేదు. రాత్రిరాత్రిళ్ళాగి గదికి వెళ్లారు. ఉదయం ఇంకా తలుపు తీయలేదు"అని కంగారుగా చెప్పింది కోడలు సుగుణ.

"ఆ" అని అంటూ ఆయన లోపలకు వెళ్ళి కొడుకు గది తలుపులు గ్రుద్దారు. ఇంక లాభంలేదని వౌకర్ల చేత తలుపులు బద్దలు కొట్టించారు.

లోపలు కొడుకు స్థితిని గమనించే సరికి ఆయనకు గుండె హఠాత్తుగా ఆగినంత పని అయింది.

కొడుకు, తన ముద్దుల కొడుకు, మంచంమీద స్పృహ లేకుండా పడివున్నాడు ఒంటి మీద చెయ్యి వేసి చూశారు. ఒళ్లుకాగిపోతోంది.జ్వర తీవ్రతకు స్పృహ లేకుండా పడివున్నాడని ఆ మిత్రపడి ఫోనులో వెంటనే రమ్మని డాక్టర్ని పిలిచి లోనికివచ్చారు సుబ్బారావుగారు. సుగుణ కలసి వాసుని మంచంమీద సర్దగా పడుకోబెట్టారు.

డాక్టర్ వచ్చి పరీక్ష చేశాడు.భయం ఏమీ లేదని ఇంజక్షన్ ఒకటి ఇచ్చాడు. ఒక అరగంట అయిన తరువాత స్పృహ వచ్చింది. వాసుకు "పర్వాలేదు. ఇంక" అని ఇంజక్షన్ ఇచ్చి డాక్టరీ బయటకువెళ్ళాడు. ఆయనతో పాటుసుబ్బారావుగారు కూడావెళ్ళారు. తండ్రి ఆందోళనను గమనించిమాడండి మీ అబ్బాయికి వచ్చే భయం ఏమీలేదు. విశ్రాంతి అవసరం. మానసికఆందోళనకు ఫలితమే ఇది జాగ్రత్తగా చూడండి" అని అంటూ సెలవు తీసుకొని ఆయన వెళ్ళిపోయాడు

* * *

సుగుణ నిద్రాహారాలు మాని అతనికి సేవ చేస్తోంది. ఒక వారం రోజులలో స్వస్థత చేకూరినా ఇంకా నీరసంగానే వుంది వాసుకు.

ఆమె ప్రశాంత, నిర్మల సాహచర్యంలోపాతగాధ అంతాఒకకలగాలా వించాడు మనస్సూర్తిగా తననుసుగుణకు అంకితం చేసుకోవాలనుకొన్నాడు. భర్త సుముఖత ఆమెను మరింత ప్రసన్నురాలిని చేసింది.

ఒకరోజు సాయంత్రం సుగుణ వాసు గదిలో దీపం వేయటానికి వచ్చింది. కళ్లు మూసుకొని పడుకొని వున్న వాసు గాజుల చప్పుడు విని కళ్ళు తెరిచాడు.

తెల్లటి నిలుకుచీర, తెల్లటి జాకెట్టు, ఒదులుగా వేసుకొన్న జడలో నుంచి తెల్లటి విరజాజులు ఆమె తెల్లటి చీరను వెక్కిరిస్తున్నాయి.

"సుగుణా?" అని పిలిచాడు వాసు.

"ఏమిటి?" అని అడుగుతూ దగ్గరికి వచ్చింది. నోరారా పిలిచిన వాసును చూస్తూ,

"సుగుణా!"

"ఏమి కావాలి"

"నీవు కావాలి "

సిగ్గుతో తల వంచుకొంది సుగుణ.

"సుగుణా! ఇక్కడ కూర్చో" అని అంటూ పక్కలో చోటు చూపించాడు.

చేతులు ఆసరాగా ఇచ్చి ప్రక్కకు కూర్చోబెట్టుకొన్నాడు సుగుణను.

"సుగుణా? నన్ను క్షమించవూ?" అని అంటూ గద్గదంగా అడిగాడు.

"నేను మిమ్మల్ని క్షమించేదానా?" అని ఆశ్చర్యంగా అడిగింది.

"లేదు సుగుణా! అంత అర్హతవాకు లేదు క్షమించవూ?" అని దీనంగా అడిగాడు వాసు.

"మీ మనశ్శాంతి కోసం ఏమయినా చేస్తాను.మీరుఎప్పుడూ సాకు దైవ సమానులు." అని అంటూ రెండుచేతులు పుచ్చుకొంది సుగుణ.

"సుగుణా!" అని అంటూ ఆనందంగా సుగుణను తన హృదయానికి చేర్చుకొన్నాడు వాసు.

గడచిన రోజులు

(8 వ పేజీ తరువాయి)

బయటపడ్డాము. ఇంక మిగతామంత్రులు వద్దకు పోలేదు. ఈ సంఘటన ఒకటి మాత్రం పుష్టంగిస్తుంది. అది సర్ సి. పి. బలమైన వ్యక్తిత్వం! ఆయన తన తీసుకుంటున్న చర్యలగూర్చి. అక్కడి పుద్యమాన్నిగూర్చి మద్రాసు రాజకీయ ప్రముఖులందరిమనస్సుల్లోకు వాచుకుపోతేయి విధంగా గట్టి ప్రచారం చేశారు ఆయన ప్రజ్ఞా చాతుర్యం అలాంటిది!

తిరువాన్కూర్ - ప్రజావుద్యమం

ఆరోజుల్లో తిరువాన్కూరు నేషనల్ బ్యాంకు చాలా పెద్ద వ్యాపారసంస్థ ఇది శ్రీ మామన్ మప్పిలైమొదలైన నిరీయను క్రిస్టియన్ల చేతుల్లో వుండేది. వీరంతా తిరువాన్కూరు మహారాజుకు వ్యతిరేకంగా జరిగే జాతి యోద్యమానికి ఎక్కువ పోద్బలం, ప్రోత్సాహం ఇస్తూండేవారు. మహారాజుకంటె ఎక్కువగా ఈ కుటుంబాలు "స్టేటు"లో ఎక్కువ అధికారాన్ని చలాయిస్తూండేవని ప్రతీతి మరి ఈ కుటుంబాలకు చెన్నైముకవంటిది ఈ బ్యాంకు. అందుచేత సర్ సి. పి. కలుగచేసుకుని ఈ బ్యాంకులోని గవర్నమెంటు డిపాజిట్లను తీసివేసి, ప్రజల నమ్మకాన్ని నీరసపరిచారు, బ్యాంకును మూసివేయవలసినజరిస్థితి ఏర్పడింది. ఎన్ని అగిచాట్లను లోనైనా దాదాపు కట్టిన డబ్బంతా తిరిగి ప్రజలకు ఈ బ్యాంకువారు ఇచ్చివేయగలిగారు. ఇట్లాంటి ఎంత పెద్ద దెబ్బలు తగిలినా ఈ కుటుంబాలు తట్టుకుంటూనే వచ్చాయి

వాళ్ళపిల్లలు మద్రాసులో చదువుకుంటూమాఉద్యమాలకుతోడ్పడుతూనే ఉండేవారు. మేమంతా మధ్య తరగతికి చెందిన కుటుంబాల వాళ్ళము కావటం చేత వాళ్ళ సిరిసందలు చూస్తే మాకు అబ్బురంగా ఉండేది. వారిలో ఒకాయన పెద్ద బూడిదరంగు కుక్క నొకదానిని కారులో మా హాస్టలు గదికి తీసుకువచ్చేవారు. ఆ కుక్క సన్నగా, పొడుగ్గా పెద్ద గాడిదంత వుండేది. నిలబడితే నాకు సగానికి వచ్చేది. రెండు కాళ్లు పైకెత్తితే గాభరాగా వుండేది. దాని పోషణకు ఖర్చు ఒక మెడికల్ విద్యార్థి భళ్ళానికి మించివుండేది. గొప్పవారి కుక్కలుకుండే గారాబం. జరుగుబాటు సామాన్య కుటుంబ సభ్యుడికి వుండదు ఎందుకు చెప్పానంటే. ఈ తిరువాన్కూరు బ్యాంకర్లు అమెరికను కాపలో మిలియనీర్లు. మనకు కోటికి పడగెత్తినవాళ్ళు! మళ్ళీ విప్లవసంబంధమైన పనులూ, ప్రచారం వచ్చేప్పటికి మధ్యతరగతి విద్యార్థులే ముందుకు వచ్చినా మేమూ, వీళ్ళూ అన్యోన్యంగా మెలిగేవాళ్ళము.

తిరువాన్కూరులో పుద్యమం నడుస్తూనేవుంది తిరువాన్కూరు బ్యాంకు మూసేశారు. మద్రాసులోవున్న కేరళ ప్రజలు ఆవేశంతో వున్నారు. ఆ పరిస్థితుల్లో మద్రాసు, పై. యం. సి. ఏ హాలులో సర్ సి. పి. బహిరంగసభ జరిపారు. ఈ మీటింగుకు వస్తున్న సర్ సి. పి. ని ఎదుర్కోవటంకోసం దాదాపు 200 మంది విద్యార్థులం వల్లకెండాలు పుచ్చుకుని ఎగ్మూర్ స్టేషన్‌లో "సర్ సి. పి. డౌన్ డౌన్" అన్న కేకలతో తయారయ్యాము. కాని ఈ సంగతి ముందుగానే తెలిసి ఆయన చెంగల్పట్టులోనే దిగి కారులో మద్రాసు చేరుకున్నారు. మాకు చిక్కేంత తెలివి తక్కువవాడు కాదు ఆ దివానుగారు!

ఇక పై. యం. సి. ఏ. మీటింగును ఎలాగైనా భగ్నం చెయ్యాలని 20,30 మందిమి కంకణం కట్టుకుని వెళ్ళాము ఇక జరిగే ఆయన మాట్లాడేదంతా రాజవిద్రోహం ("సెడిషన్") అని చెప్పొచ్చు. హింసను హింసతోనే ఎదుర్కోవాలనీ, బ్రిటిషువాళ్ళను ఈ దేశం నుంచితరిమివెయ్యటానికి అదేమార్గమని ఆయన చెప్పారు. కృష్ణుడు అర్జునుడికి చేసిన బోధను గుర్తుకుతెస్తూ,మధ్యాహ్న మార్తాండుడి మాదిరిగా విప్లవజ్యోతి చేశారాయన. ఈ పచ్చి దౌర్జన్యావేశం చూస్తోంటే. బ్రిటిషు వారి "సర్" గౌరవ పతకాన్ని పొందిన "సి పి" మాట్లాడుతున్నాడా లేక ఏ భగవత్ సింగైనా వచ్చాడా అనిపించింది నిజంగా సర్ సి. పి. గాబట్టి ఆధోరణికి గవర్నమెంటు ఏమీ చెయ్యలేదుగాని, మరెవరైనా అయితే ద్వీపాంతరముతప్పేదికాదు. అదే యుద్ధకాలమయితే ఉరితీతకు కూడ పడొచ్చు! మరి అంత తీవ్రంగా ఆయన మాట్లాడుతోంటే, మేమంతా నివ్వెరపోయి చూడటమే గాని, అల్లరి ఏంచెయ్యగలం?

"తిరువాన్కూరు వారం" ఆఖరి రోజునమాత్రంసర్ సి. పి. ది ఒక పెద్ద గడ్డిబొమ్మను ఊరేగించి తీసుకెళ్ళి మద్రాసు టప్లీసేను బీచిలో పెద్ద పథచేసి తగులబెట్టాము. అప్పటి నా చేష్టలతో బాగా పరిచయమున్న మిత్రులొకరు "డాక్టర్! ఇంక మీరు మద్రాసులో సర్ సి.పి. గడ్డిబొమ్మను భుజాన వేసుకునిముందర నడుస్తూన్న దృశ్యమే జ్ఞాపకం వస్తోంది" అంటూ నవ